01ATP14_01ATP14.qxd 14-01-2023 PM 10:31 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 15 జనవరి 2023 పేజీలు : 04

# రైతుల పండుగ సంక్రాంతి

- ఉమ్మడి మదన్ మోహన్‌రెడ్డికి అభినందనలు
- సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న అనంత




రాతిదూలం లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనంత, పోటీలను తిలకిస్తున్న ఎమ్మెల్యే జడ్పీ ఛైర్మన్

**అనంతపురం సిటీ, జనవరి 14 ప్రభాతవార్త**

రైతులు పండించిన పంటలు చేతికొచ్చిన వేళ ఎంతో సంతోషంగా మూడు రోజులు జరుపుకునే పండుగ సంక్రాంతి అని, అందుకే సంక్రాంతి పండుగను రైతుల పండుగగా పరిగణిస్తారని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం అనంతపురం అర్బన్ పరిధిలోని నారాయణపురం పంచాయితీలో నిర్వహించిన మన ఊరు–మన సంక్రాంతి కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ బోయ గిరిజమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్యలతో కలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా రాష్ట్రస్థాయి రాగుడు పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. మన సాంస్కృతి, సంప్రదాయాలు మరుగున పడుతున్న వేళ, నగరానికి ఆమడ దూరంలో ఉన్న నారాయణపురంలో మన ఊరు–మన సంక్రాంతి పేరుతో రాష్ట్రస్థాయి రాతిదూలం లాగుడు పోటీలు, ముగ్గుల పోటీలను పెద్ద ఎత్తున నిర్వహిస్తూ సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేస్తున్న వైఎస్ఆర్ సిపి నాయకులు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి రాష్ట్రంలో రైతు సంక్షేమం దిశగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. దానితో పాటు ఆ దేవుడి చల్లని దీవెనల వలన గత రెండు సంవత్సరాలుగా వర్షాలు సంవృద్ధిగా పడుతున్నాయని, దేశంలోనే కరువు జిల్లాగా పేరు పొందిన అనంతపురం జిల్లా సైతం వర్షాలు బాగా పడి భూ గర్భ జలాలు పెరిగాయని హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు సంక్రాంతి పండుగను ఆయురారోగ్యాలతో సంతోషంగా జరుపుకోవాలని సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీ ఛైర్మన్ బోయ గిరిజమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా మాట్లాడుతూ.. మరుగున పడుతున్న మన సంప్రదాయాలను గుర్తు చేస్తూ మన ఊరు మన సంక్రాంతి సంబరాల్లో తనను కూడా భాగస్వాములను చేసినందుకు సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, పలువురు వైసీపీ ముఖ్య నాయకులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కళ తప్పుతున్న సంక్రాంతి

## కనుమరుగైన బసవన్నలు.. హరిదాసులు..

## - గ్రామాల్లో పెరుగుతోన్న పట్టణ సంస్కృతి



**ఆత్మకూరు జనవరి 14 ప్రభాతవార్త**

భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలు మానవుని జీవన విధానంతో పాటు పశు సంపదకు ప్రాముఖ్యత సంతరించుకుంటుంది. ఆవును గోమాతగా భావిస్తే, ఎద్దును నందీశ్వరుడిగా పూజిస్తారు. జానపద కళకు పాడిపశువులు ప్రధానం కాగా గ్రామాల్లో గంగిరెద్దుల ఆట పండుగ వాతావరణాన్ని తలపిస్తుంది. గంగిరెద్దుల ఆట భారతీయ సంస్కృతిలో భాగమవ్వగా పూర్వకాలం మొదలుకుని ఇప్పటివరకూ మనుగడులో ఉన్నటువంటి ఈ కళ గ్రామీణ, పట్టణ వాసులను అలరించేంది. హిందూ సాంప్రదాయం ఉట్టిపడేలా తెలుగు వారందరూ సంక్రాంతి పండుగను గొప్పగా జరుపుకునే పండుగ సంక్రాంతి. ఆరుగాలం చమటోడ్చి పండించిన పంటలు చేతికందుతున్న నేపద్యంలో వస్తున్న సంక్రాంతి పండుగ గ్రామీణ రైతుల కళ్ళలో ఆనందం నింపుతుండేది. హరిదాసులు గంగిరెద్దుల ఆట సంక్రాంతి పండుగ ప్రత్యకత అయితే అయ్య గారికి దండంపెట్టు అని వాటి యజమాని విన్యాసాలకు అనుగుణంగా తల ఊపే బసవన్నలు నూతన వస్త్రాల అలంకరణతో ఆకట్టుకుంటాయి. సంక్రాంతి పండుగ రోజున వేకువజామున పాటలను ఆలపిస్తూ వస్తున్న హరిదాసులతో కన్నుల పండువగా ఉండేది. ప్రస్తుతం క్రమంలో ఇలాంటి సంప్రదాయం చాలా అరుదుగా కన్పిస్తోంది. నాడు భారతీయ సాంప్రదాయం ఉట్టిపడేలా నిలుస్తున్న జానపద కళ అంతరించిపోతుండగా వ్యవసాయానికి దన్నుగా ఉండే బసవన్నలు కూడా నేడు కనుమరుగవ్వటం ద్వార గ్రామాల్లో సంక్రాంతి కళ తప్పుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాల్లో సంక్రాంతి పండుగ మాసంలో బసవన్నలు తిరుగుతూ సందడి చేయడం పరిపాటిగా మారగా పలుచోట్లా ప్రత్యేక ప్రదర్శనలు కూడా ఇస్తూ ప్రజలను ఆనందింపజేసేవారు. డూ డూ బసవన్న ఇటురారా.. అమ్మవారికి దండం పెట్టు..అయ్యవారికి దండం పెట్టు అంటూ గంగిరెద్దుల ఆట మన భారతీయ సంస్కృతిలో ఓ భాగం. గంగిరెద్దుల సందడి డూ డూ బసవన్నల విన్యాలసాలతో గ్రామాల్లో సంక్రాంతి సందడిగా ఉండేది కానీ నేడు అలాంటి ఆట పాటలతో గంగిరెద్దులను ఆడించి ప్రజలను సంతోషపెట్టే మేళగాళ్ళు, కళాకారులు కనుమరుగు కావటం సంక్రాంతి పండుగ రోజున గ్రామాల కళ కళగానే మిగులుతోంది. ఒకప్పుడు దేదీప్యమానంగా వెలిగిన ఈ సాంప్రదాయం ప్రస్తుతం అరుదుగా కనిపిస్తుండటం, గంగిరెద్దులను ఆడించే కుటుంబాలు వారిని ఆదరించేవారు లేకపోవటంతో ఇతర ఉపాధి పనులను వెతుక్కుంటూ వలస బాట పట్టడం కారణంగా ఈ సంప్రదాయం పూర్తిగా అంతరించిపోయిందని చెప్పవచ్చు. వాస్తవానికి గంగిరెద్దుల ఆట అనేది ఒక జానపద కళారూపం. ఇది ప్రాచీనమైనది, కానీ గ్రామీణ ప్రాంతాల వారు వ్యవసాయాన్ని వదిలిపెట్టి ఉద్యోగాల వేటలో పట్టణాల బాట పట్టడంతో జానపద కళకు ఆదరణ కరువ్వటం ద్వారా బసవన్నలను ఆడించే కళాకారుల జీవితాలు అంధకారం కాగా వారంతా కుటుంబాల పోషణ భారమై ప్రత్నామ్నాయ ఉపాధి పనులకు వలస బాట పట్టక తప్పలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి భారతీయ సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తున్న జానపద కళలకు ప్రోత్సాహాన్ని అందిస్తూ వాటిపై విస్తృత ప్రచారాన్ని చేయిస్తూ పాఠ్యాంశాల్లోనూ పొందుపరచి చిన్నారులకు విద్యాభోదన చేయించాల్సిన అవసరం ఎంతైనావుందని పలువురు కోరుతున్నారు.



# నీలకంఠేశ్వరుడిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్



నలకంటేశ్వర స్వామిని దర్శించుకుంటున్న కలెక్టర్ దంపతులు

**మడకశిర టౌన్, జనవరి 14 ప్రభాతవార్త**

శ్రీ నీలకంఠాపురంలో వెలసిన శ్రీ నీలకంటేశ్వరుడిని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ దంపతులు శనివారం సందర్శించి దర్శించుకున్నారు. మండల పరిధిలోని మాజీ మంత్రి రఘువీరారెడ్డి కుటుంబ సభ్యులు నిర్మించిన శ్రీ నీలకంటేశ్వర ఆలయాన్ని కలెక్టర్ దంపతులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ రఘువీరా దంపతులతో కూడి కలెక్టర్ బసంత్‌కుమార్ దంపతులు ముందుండి పూర్వ వైభవాన్ని తీసుకురావడంతోపాటు భక్తుల మదిని దోచే విధంగా తీర్చి దిద్దడంతోపాటు భక్తి ప్రతులు పరిడవిల్లే విధంగా తీర్చి దిద్దడం అభినందనీయం అన్నారు. తాను బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి శ్రీ నీలకంటేశ్వరుడిని దర్శించుకోవాలని అనుకున్నప్పటికీ ఉద్యోగ రీత్య రాలేకపోయానని భోగి పండుగను పురస్కరించుకుని దర్శించుకోవడానికి శ్రీ నీలకంఠాపురం గ్రామానికి వచ్చానన్నారు. పండుగను పురస్కరించుకుని ఆయన జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈయన వెంట స్థానిక తహశీల్దారు ఆనంద్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ బసంత్‌కుమార్ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు

## సిద్దేశ్వరస్వామి సన్నిధిలో జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

**అమరాపురం, జనవరి 14 ప్రభాతవార్త**

మండల పరిధిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హేంజేరు సిద్ధేశ్వరస్వామి దేవాలయం నందు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ దంపతులు శనివారం స్వామి వారిని దర్శించుకుని ఆలయ అర్చకుల చేత పలు పూజలు, అభిషేకాలు చేయించుకుని మొక్కుకున్నారు. ఆలయ కమిటి ఛైర్మన్ మంజునాథ్ గ్రామ సర్పంచ్ తిపే స్వామిలు పాల్గొని జిల్లా కలెక్టర్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయం యొక్క విశిష్టతను దేవాలయ అర్చకులు రవిస్వామి కలెక్టర్‌కు వివరించారు. అదే విధంగా దొడ్డేశ్వరస్వామి, చోళభైరవేశ్వరస్వామి లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టర్ దంపతులకు ఆలయకమిటి ఛైర్మన్ మంజునాథ్ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు కావాల్సిన సౌకర్యాలపై ఛైర్మన్ మంజునాథ్ విన్నవించారు.

# నియంత ప్రభుత్వాన్ని తరిమి కొట్టండి

- మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ చౌదరి
- ఉద్రిక్తతల నడుమ జీవో ప్రతులు భోగి మంటల్లో దగ్ధం
- అడ్డుకోవడానికి ప్రయత్నించిన పోలీసులు

**అనంతపురం అర్బన్, జనవరి 14 ప్రభాతవార్త**

నియంత ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని మాజీ శాసనసభ్యులు ప్రభాకర్ చౌదరి పిలుపునిచ్చారు. శనివారం తన నివాసం ముందు బోగిమంటల్లో జీవో నెంబర్ ఒకటి ప్రతులు దగ్ధం చేశారు. పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నం చేయడంతో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పాడ్డాయి. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు హాజరై సైకో పోవాలి.. సైకిల్ రావాలి, ఇదేమి రాజ్యం ఇదేం రాజ్యం దోపిడి రాజ్యం దొంగల రాజ్యం అంటూ భోగిమంటల్లో జీవో నెంబర్ ఒకటి ప్రతులు దగ్ధం చేశారు. పోలీసులు అడ్డుకున్న కూడా నినాదాలు చేస్తూ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ.. ఏపిలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వం ప్రతిపక్షాలను అనగదొక్కడానికి పోలీసు యంత్రాంగాన్ని వినియోగిస్తోందన్నారు. ప్రతిపక్షాలను అనగదొక్కడానికి పోలీసు యంత్రాంగాన్ని వినియోగిస్తోందన్నారు. ప్రతి యేటా భోగి మంటలు వేయడం ఆనవాయితీగా వస్తోంది. భోగి మంటల్లో జీవో నెంబర్ ఒకటి ప్రతులు వేస్తున్నారన్న దురాచార దురాలోచనతో ప్రభుత్వం పోలీసు యంత్రాంగాన్ని వాడుకోవడం సిగ్గు చేటు అన్నారు. రాజకీయ పార్టీల గొంతు నొక్కడానికి, ప్రభుత్వం ఈ విధమైన ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకున్నటికీ, వాటిని మాట్లాడకూడదు నిరసనలు తెలియజేయకూడదని, పోలీసులకు ఆదేశాలిస్తోందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. ఎమర్జెన్సీ కాలంలో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కూడా ఇటువంటి అనగదొక్కే కార్యక్రమాలు చేయలేదన్నారు. చట్టాన్ని తమకు అనుగుణంగా మలుచుకుని ప్రతిపక్షాలను అణగదొక్కాలని చూస్తున్నారని, ప్రజలలో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి ప్రభుత్వం ఈ విధంగా ప్రయత్నిస్తోందన్నారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా, తెలుగుదేశం ప్రభంజనాన్ని ఆపలేరని, వచ్చే ఎన్నికల్లో సత్తా చూపుతామన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని చేస్తామన్నారు. కార్యక్రమంలో దేవళ్ల మురళీ, మారుతికుమార్‌గౌడ్, డిష్ నాగరాజు, సరిపూటి రమణ, సిమెంట్ పోలన్న, కూచి హరి, సుధాకర్ యాదవ్, ముక్తియార్, వెంకటకృష్ణ, శ్రీనివాస్‌చౌదరి, రావి శ్రీనివాస్‌చౌదరి, మనెమ్మ, కవిత, కృష్ణవేణి, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, వడ్డే మురళీ, చిరోళ్ల రామాంజినేయులు పాల్గొన్నారు.



జీవో ప్రతులను భోగి మంటల్లో దగ్ధం చేస్తున్న దృశ్యం

# అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

## - 17 లక్షల సొత్తు స్వాధీనం

**పెనుకొండ, జనవరి 14 ప్రభాతవార్త**

తాళాలు వేసిన ఇళ్ల దుకాణాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. శనివారం పెనుకొండ డిఎస్‌పి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ హుస్సేన్ పీరా వివరాలు వెల్లడించారు. తాళాలు వేసిన ఇళ్లనే లక్ష్యంగా చేసుకుని పలు దొంగతనాలకు పాల్పడుతున్న పట్టుకునేందుకు ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్ ఆదేశాలు మేరకు పెనుకొండ సీఐ కరుణాకర్, ధర్మవరం ట్రాఫిక్ సిసిఎస్, ఇన్‌చార్జ్ వహీద్ బాషా, కియా ఎస్సై వెంకట్ రమణ, రొద్దం ఎస్ఐ నాగ స్వామి వారి సిబ్బందిలతో ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ టీం సభ్యులు చాకచక్యంగా నలుగురు అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యులను రొద్దం మండలం చెరుకూరు గ్రామం వద్ద శుక్రవారం అదుపులోకి తీసుకున్నారన్నారు. విచారణలో 29దొంగతనం కేసు, రొద్దంలో 9 కేసులు, పరిగిలో 4 కేసులు, మడకశిరలో 4 కేసులు, అనంతపురంలో 4 కేసులు, గుడిబండలో 1 కేసు, కర్ణాటక రాష్ట్రం పావగడ తాలూకా అరిసికెరలో 1 కేసు వైఎన్‌ఎస్ కోటేలో 2 కేసులు మొత్తం 29 కేసులలో వీరికి సంబంధం ఉన్నట్లు అయిందన్నారు. ఈ ముఠాలో ఉన్న మరో ఇద్దరు దొంగలు పరారీలో ఉన్నారని వారు పట్టుబడితే మరిన్న వివరాలు వెల్లడవుతాయని డిఎస్పీ తెలిపారు.




### నింధితుల నేపథ్యంలో..

పలు కేసుల్లో నింధితులుగా ఉన్న కర్ణాటక రాష్ట్రం పావగడ తాలూకా జాజు రాయని హళ్లి గ్రామానికి చెందిన బొమ్మలాట ఆంజినేయులు ఉరఫ్ అంజి, అదే గ్రామానికి చెందిన నరేష్, పావగడ తాలూకా అరిక్యాతన హళ్లి గ్రామానికి చెందిన రాఘవయ్య, పావగడ తాలూకా కొమరలహళ్లి గ్రామానికి చెందిన శేషగిరిరావు ఉరఫ్ శశిలను పోలీసులు అరెస్టు చేశారు. నింధితులను విచారణ అనంతరం కోర్టుకు హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.

### రూ.17 లక్షల సొత్తు స్వాధీనం..

అరెస్టు అయిన నింధజతుల నుంచి 29 కేసులకు సంబంధించి 320 గ్రాముల బంగారు ఆభరణాలు 630 గ్రాముల వెండి ఆభరణాలు ఒక మోటార్ సైకిల్ మొత్తం రూ.17 లక్షల సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో సిఐలు కరుణాకర్ ఉరేష్‌బాబు ఎస్సైలు వెంకటరమణ, నాగస్వామి, రమేష్ కానిస్టేబుల్ మారుతి రామకృష్ణ గంగాధర్ ఆదినారాయణ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.




## అనంతపురం నగరంలో శనివారం తెల్లవారుజామున భోగి పండుగ సంబరాలు పలు చోట్ల కనువిందు చేసిన దృశ్యాలు





06ATP27_06ATP27.qxd 14-01-2023 PM 10:33 Page 1



## సంక్రాంతి పండుగ అందరికీ శుభాలు చేకూర్చాలి

### -ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి



**ఉరవకొండ, జనవరి 14 ప్రభాతవార్త :** తెలుగుజాతి సగర్వంగా జరుపుకునే అచ్చమైన తెలుగు పండుగ సంక్రాంతి అందరికీ శుభాలను చేకూర్చాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఆకాంక్షించారు. శనివారం ఆయన ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో సకాలంలో వర్షాలుపడి పాడి పంటలతో రాష్ట్ర సుభిక్షం కావాలని, ఆయురారోగ్యాలతో ప్రతిఒక్కరూ ఆర్థికంగా బలపడి ఆనందంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నానన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పేద బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టడానికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు.

## భోగిమంటలతో సంక్రాంతికి స్వాగతం





శివాలయం ముందు భోగిమంటలు వేసుకున్న శివమాలధారులు

**బత్తలపల్ల, జనవరి 14 ప్రభాతవార్త :** మకర సంక్రాంతి పర్వదినం మొదటి రోజైన భోగి పండుగ రోజు తెల్లవారుజామునే భోగిమంటలు వేసి సంక్రాంతికి ప్రజలు స్వాగతం పలికారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకలో శనివారం భోగి పండుగను పాతవస్తువులతో భోగి మంటలు వేసి యువత, చిన్నా, పెద్ద తేడా లేకుండా కేరింతలు కొడుతూ ఆనందంగా జరుపుకున్నారు. భోగిని పురస్కరించుకుని చిన్నారులపై భోగిపళ్ల(రేగుపండ్లు), పూలు వేసి తల్లిదండ్రులు ఆశీర్వదించారు. తమ చిన్నారులకు అంతా మంచే జరగాలని ఆకాంక్షించారు. మహిళలు తెల్లవారుజామునుండే ఇంటిముంగిట అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. పోలీసలు గ్రామాలలో కోడిపందేలు, జూదాలు జరపవద్దని ప్రజలకు హెచ్చరికలు చేశారు.

## విద్యుత్ తీగలు తగిలి పశుగ్రాసం దగ్ధం

### - డ్రైవర్‌కు తీవ్రగాయాలు

**బత్తలపల్లి, జనవరి 14 ప్రభాతవార్త :** పశుగ్రాసాన్ని ట్రాక్టర్‌లో తరలిస్తుండగా విద్యుత్ తీగలు తగిలి గడ్డి దగ్ధం కాగా ప్రమాదం నుండి బయటపడే సమయంలో డ్రైవర్ తీవ్రంగా గాయపడిన సంఘటన మండలకేంద్రంలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే శనివారం మండలకేంద్రానికి చెందిన రమేష్ ఎం.చెర్లోపల్లిలో రూ 12వేలకు కొనుగోలు చేసిన గడ్డిని ట్రాక్టర్‌లో తరలిస్తున్నాడు. ట్రాక్టర్ బత్తలపల్లి సచివాలయం వద్దకు రాగానే ట్రాక్టర్‌లోని గడ్డికి విద్యుత్ తీగలు తగలడంతో మంటలు వ్యాపించాయి. వెంటన డ్రైవర్ పోతలయ్య మంటలు ఎగిసిపడకుండా ఆర్పేందుకు ప్రయత్నించాడు. అయినా ఫలితం లేకుండా పోవడంతో ట్రాక్లర్ పైనుండి కిందకు దూకేశాడు. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు ఎడమకాలు రెండుచోట్ల విరిగిపోయింది. స్థానికులు అక్కడికి చేరుకుని డ్రైవర్‌ను ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. ట్రాక్టర్‌లోని గడ్డి పూర్తిగా కాలిపోయింది.

## పెన్నహోబిళంలో వైభవంగా శ్రీవారి ప్రాకారోత్సవం

### -శ్రీ లక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు



పెన్నహోబిళంలో శ్రీవారి పల్లకీ ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జనవరి 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శుభకృత్‌నామ సంవత్సరం పుష్యమాస బహుళ సప్తమి శనివారం సాయంత్రం శ్రీవారి ప్రాకారోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల ్లకీలో కొలువుదీరి ్చన ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. భోగి పండుగ కావడంతో జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి నూతన రథం తయారీకు రూ.1.42 లక్షల విరాళాలు

### -ప్రకటన విడుదల చేసిన ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్

వార్త ప్రభావం



**ఉరవకొండ, జనవరి 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామి నూతన రథం తయారీకు భక్తుల నుండి తాజాగా 1,42,348 రూపాయల విరాళాలు అందాయని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ తెలిపారు. ఈనెల 9వ తేదీన 'వార్త'లో 'శ్రీవారి నూతన రథం తయారీ విరాళాల వెల్లడిలో గోప్యత..!' అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడటంతో ఆయన స్పందించి శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆస్ట్రేలియాకు చెందిన నరేష్ చౌదరి 1,00,116 రూపాయలు, విడపనకల్లుకు చెందిన ముమ్మడివారి జ్ఞాపకార్థం 11,116 రూపాయలు, దావణగేరికు చెందిన ఎన్.సహన 11,000 రూపాయలు, ధర్మవరంకు చెందిన వి.నిఖిల్‌కుమార్ 10,000 రూపాయలు, వజ్రకరూరుకు చెందిన పి.ఓబులేసు 5,116 రూపాయలు, గుంతకల్లుకు చెందిన సయ్యద్ షరీఫ్ 5,000 రూపాయలు విరాళం అందించారన్నారు. తాజాగా వచ్చిన విరాళాలతో కలిపి ఇప్పటివరకు రథం తయారీకు వచ్చిన విరాళాలు 77,93,540 రూపాయలకు చేరాయని ఈఓ ఆ ప్రకటనలో వివరించారు.

## ఘనంగా భోగి వేడుకలు



**రామగిరి, జనవరి 14 ప్రభాతవార్త :** మండలంలో భోగిపండుగను ప్రజలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి పండుగ అంటే ముగ్గుల పండుగ ఆకవడంతో గ్రామాలలో ఇళ్ల ముందు లోగిళ్లమ ఉగ్గులతో నిండిపోయా యి. తెల్లవారు జామునే ముగ్గులు వేసి గొబ్బెమ్మలు ఉంచి ముగ్గులు వేశారు. పిల్లలు గాలిపటాలు ఎగురవేస్తూ ఆనందంగా గడిపారు. ఎక్కడ చూసిన రైతులు పంటలు లేకపోవడంతో పండుగ ముగ్గులకే పరిమితమైంది.

← లోగిళ్లలలో వెలసిన ముగ్గులు

## సైతాన్ ప్రభుత్వం పోవాలి



భోగిమంటల్లో జీవో నెంబర్ ఒకటిని కాలుస్తున్న దృశ్యం

**మడకశిర టౌన్, జనవరి 14 ప్రభాత వార్త :** ఒక్క అవకాశం పేరుతో రాష్ట్రాన్ని గద్దెనెక్కి పరిపాలన సాగిస్తున్న రాక్షస ప్రభుత్వం పోవాలని తేదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నేతృత్వంలో తెలుగు తమ్ముళ్ల నిరసన వ్యక్తం చేశారు. శనివారం భోగి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని బాలాజీ నగర్ పార్టీ కార్యాలయం ముందు భోగి మంటలను వేసి చీకటి పాలన తలపించేలా విడుదల చేసిన జీవో నెంబర్ ఒకటి పత్రాన్ని భోగి మంటల్లో వేసి క లుస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ.. జీవో నెంబర్ ఒకటిని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతిపక్ష నేతలపై అణిచివేతను నశించాలి అన్న నినాదాలతో హోరెత్తించారు. ప్రతియేటా అధికారంలో తేదేపా ఉన్నప్పుడు సంక్రాంతి కానుకలు రంజాన్ సందర్భంగా రంజాన్‌తోఫాలతోపాటు క్రిస్మస్ సోదరులకు సైతం తీపి వంటకాలు వండుకుని సుభిక్షంగా ఉండేలా అందించేవారమని అయితే నేటి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో అన్ని వర్గాల ప్రజలు హుసురుమంటూ పండగలు జరుపుకోవాల్సి న దుర్భర పరిస్థితులు నెలకొనడం దారుణం అన్నారు. వైకాపా పాలనలో అటు సామాన్యులే కాక ఇటు ఉద్యోగులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భవిష్యత్తు తేదేపాదే అధికారం రాబోతోందని ఆయన జోష్యం చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉంటున్న అధికారులకు ప్రజానీకానికి భోగి సంక్రాంతి కానుమ పండుగ పండుగ శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీణివాస్‌మూర్తి, పట్టణ అధ్యక్షులు మనోహర్, తెలుగు యువత నాయకులు తిమ్మరాజు, రవి, వైస్ చైర్మన్ నాగరాజు, సుబ్బరాయుడు, కన్నా, నాగరాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన మద్యాన్ని ధ్వంసం చేసిన పోలీసులు



పట్టుబడిన మద్యాన్ని ధ్వంసం చేస్తున్న పోలీసులు

**రామగిరి, జనవరి 14 ప్రభాతవార్త :** పోలీస్ స్టేషన్‌లో శనివారం అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడిన మద్యాన్ని నశింపచేశారు. 22 కేసులలో కర్ణాటక మద్యం, ఆంధ్రామద్యం మొత్తం 311 లీ ట ర్ల వ ు ద్యా న్ని శనివారం పోలీసులు పారబోశారు. వీటి విలువ రూ.1,39,345 ఉంటుందని పోలీసులు తెలిపారు. రామగిరి సమీపంలో కల్పవల్లికి వెళ్లే రహదారి పక్కన ఈ మద్యాన్ని ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ జనార్ధన్‌నాయుడుతోపాటు సెబ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## చీకటి జీవోలతో ప్రజాస్వామ్యాన్ని వైసీపీ కూనీ చేస్తోంది



చీకటి జీవో ప్రతులను భోగిమంటల్లో వేస్తున్న టీడీపీ నాయకులు

**రావుగిరి, జనవరి 14 ప్రభాతవార్త :** చీకటి జీవోలతో వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తోందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. శనివారం రామగిరి టిడిపి కార్యాలయం వద్ద, శ్రీహరిపురం గ్రామంలో టీడీపీ నాయకులు సైకో పాలన పోవాలి, మూడు రాజధానులు వద్దు, జీఓ నెంబర్ 1 ప్రతులను భోగిమంటల్లో వేసి తగలబెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్ని చీకటి జీవోలు తెచ్చినా టిడిపికి వస్తున్న ప్రజాదరణను తగ్గించలేరని, వైసీపీ చేస్తున్న అరాచకాలే ప్రజలు టీడీపీ వైపు మొగ్గుల చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు బడముద్దల రంగయ్య, మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతిప్రసాద్, తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్‌నాయుడు, ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పోతన్న, మండల ఉపాధ్యక్షులు ఆంజినేయులు, నాయకులు శ్రీనివాసులు, గుర్రం శీన, పేరూరు సుబ్బు, విశ్వనాథ్, పేపర్‌శీనా, అక్కులప్ప, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో ఉచితంగా సినిమా వీక్షణ



వీరసింహారెడ్డి వీక్షనకు వెళ్తున్న రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు

**అగళి, జనవరి 14 ప్రభాతవార్త :** మండలంతోపాటు మడకశిర నియోజకవర్గంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తల కోసం రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి రొళ్ల మండలం రత్నగిరి సినిమాథియేటర్‌లో ఉచితంగా ప్రేక్షకులు వీక్షించే విధంగా సినిమాకు అనుమతిని టీడీపీ ఉపాధ్యక్షులు ఇప్పించడంతో థియేటర్ వద్ద పండుగ వాతావరణం నెలకొంది. తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కూడా టపాసులు పేల్చి ఘనంగా స్వాతం పలికారు. తెలుగు దేశపార్టీ నాయకులతో కలిసి వీర సింహారెడ్డి సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సినిమాలో సంచి సందేశం ఉందని, దీనిని ప్రేక్షకులు అవగాహన చేసుకుంటే రాష్ట్రంలో ఏ పరిస్థితులు ఉన్నాయో.. ఏమి జరుగుతున్నాయో.. కళ్లకు కట్టినట్లు బాలకృష్ణ డైలాగుల ద్వారా తెలుస్తుందని, వచ్చే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ విజయదుందుబి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆర్‌అండ్‌బీ బీటీ రోడ్డులో గుంతలు పూడ్చివేత

**ఉరవకొండ, జనవరి 14 ప్రభాతవార్త :** ఉరవకొండ నుండి కణేకల్లు వరకుగల బీటీ రోడ్డులో గుంతల పూడ్చివేత పనులను ఆర్‌అండ్‌బీ అధికారులు శనివారం చేపట్టారు. ఈక్రమంలోనే మండల పరిధిలోని రేణిమాకులపల్లి గ్రామంవద్ద జరుగుతున్న ప్యాచింగ్ పనులను గ్రామ సర ్పంచ్ బోయ రామాంజినేయులు పరిశీలించారు. ఈనెల 17, 18 తేదీల్లో గ్రామంలో రెండు రోజులపాటు శ్రీ మారెమ్మ తల్లి ఊరి దేవర జరుగుతుండటం ఈ దేవరకు వేలాదిగా వివిధ ప్రాంతాల నుండి జనం తరలివస్తుండటంతో వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఇప్పటికే పారిశుద్ధ్య మెరుగునకు సర్పంచ్ చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సర్పంచ్ విజ్ఞాపన మేరకు ఆర్‌అండ్‌బీ శాఖ స్పందించి గ్రామానికి వచ్చే బీటీ రోడ్డులో ప్యాచింగ్ పనులు చేపట్టడం విశేషం.

పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ బోయ రామాంజినేయులు



## సైకో పాలన పోయి.. సైకిల్ పాలన రావాలి



సైకో జీవోలను భోగిమంటల్లో కాల్చివేస్తున్న టిడిపి శ్రేణులు

**రొద్దం, జనవరి 14 ప్రభాతవార్త :** శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బి.కె పార్థసారథి ఆదేశాల మేరకు శనివారం రొద్దం నగర పంచాయతీ కార్యాలయం ముందు టిడిపి నాయకులు, కార్యకర్తలు వైసీపీ ప్రజా వ్యతిరేక జీవోలు, ప్రజా వ్యతిరేఖ జీవోలు అమలు చేసి ప్రజలను ఇబ్బందులు పెడుతున్న సీయం సైకో పాలన పోయి.. సైకిల్ పాలనా రావాలని సీయం జగన్ ప్రవేశపెట్టిన సైకో జీవో పత్రాలను భోగి మంటల్లో వేసి కాల్చి వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రొద్దం నరసింహులు, పెనుకొండ నియోకవర్గ కమిటీ అధ్యక్షులు ఈ చిన్నప్పయ్య, కన్వీనర్ నరహరి, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు ఈసి హరీష్, పెనుకొండ నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వి. చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి మురళీ, పుల్లప్ప, ఎన్ గోవిందరాజులు, కె. చంద్రశేఖర్, అక్బర్, ఉగ్రప్ప, పి, నాగరాజు, రుద్ర ప్రసాద్, ముత్యాలప్ప, కోళ్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చీకటి జీవో 1 రద్దు చేయాలని భోగి మంటల్లో ప్రతుల దగ్ధం

**అమరాపురం, జనవరి 14 ప్రభాతార్త :** అమరాపురం బస్టాండ్ ఆవరణం నందు వైకాపా తీసుకొచ్చిన చీకటి జీవో1 ను రద్దు చేయాలని టిడిపి ఆధ్వర్యంలో శనివారం ప్రతులను భోగిమంటల్లోదగ్ధం చేశారు. ఈకార్యక్రమం నందు జిల్లా టిడిపి కార్యదర్శి కె. నరసింహామూర్తి, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, మాజీ కన్వీనర్ శివరుద్రప్ప, మండల కన్వీనర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింహామూర్తి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కగా సభలు, సమావేశాలు నిర్వహించకుండా జీవో నెంబర్ 1ను తీసుకొచ్చి సమావేశాలు నిర్వహించ ఉంచకుండా అడ్డుకోవడం సీయం జగన్ నీచ చర్యలకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు విద్యుత్ చార్జీలు, డీజల్, పెట్రోల్ ధరలు, నిత్యవసర సరుకులు పెంచి సామాన్య, పేద మధ్యతరగతి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఒక్క చాన్స్ పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం ఒక్క చాన్స్‌తోనే మాయయం అవ్వడం ఖాయమన్నారు. ప్రతిపక్షాలను గొంతు నొక్కేందుకు బ్రిటిష్ కాలం నాటి జీవోను తీసుకొచ్చి ప్రజలకు అడ్డంకిగా మార్చడం చాలా దారణమన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఇలాంటి నీచ సాంస్కృతి లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ సాధికార కమిటి సభ్యులు మంజునాథ్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్, తెలుగు యువత ఉపాధ్యక్షులు రఘు, టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి నవీన్ కుమార్, ఎస్సీ సెల్ కార్యదర్శి రాజశేఖర్, తెలుగు యువత ఉపాధ్యక్షులు నాగరాజు, పట్టణ అధ్యక్షులు నాగరాజు, నీరంజన్, మాజీ ఎంపిపి రామిరెడ్డి, రాజు, హాలుకూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సైకో పోవాలి - సైకిల్ రావాలి అంటూ నినాదాలు

### -జిఒనెంబర్-I ప్రతులను భోగిమంటల్లో వేసిన టిడిపి నాయకులు



జిఒ ప్రతులను భోగిమంటల్లో వేస్తున్న తేదేపా నాయకులు

**గోరంట్ల, జనవరి 14 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం, శ్రీసత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి ఆదేశాల మేరకు వైసిపి ప్రజావ్యతిరేక జిఒలు, ప్రజా కంఠక జిఒలను భోగి మంటల్లో వేసి రాష్ట్ర ప్రజలకు రానున్న రోజుల్లో మంచి జరగాలని కోరుతూ గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భోగి మంటల కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదా లుచేస్తూ జిఒ కాపీలను మంటల్లో కాల్చివేశారు. ఈ కార్య క్రమంలో టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్, పార్లమెంట్ కార్యదర్శి కొత్తపల్లి దేవా నరసిం హులు, జిల్లా కార్యదర్శి వేణుగోపాల్‌రాయల్, మండల కార్యదర్శి అశ్వత్థ రెడ్డి, బిసి సెల్ గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, బెల్లాలచెరువు చంద్ర, నీలకం ఠారెడ్డి, ఉమర్‌ఖాన్, జయరామ్, గిరిధర్, రామ్మోహన్, హరి, శ్రీనివాస ులు, సోమశేఖర్, అమానుల్లా, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య



యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన దృశ్యం

**గుత్తి, జనవరి 14 ప్రభాతవార్త :** పట్టణంలోని బిసి కాలనీలో నివాసం వుండే రాజు (28) అనే యువకుడు శనివారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రైవేటు కారు డ్రైవర్‌గా పనిచేసే ఇతను వ్యక్తిగత కారణాల వల్ల ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పెన్షనర్ల బకాయి డిఎలు చెల్లించాలి



సంఘం అధ్యక్షుడు మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జనవరి 14 ప్రభాతవార్త :** దీర్ఘకాలికంగా పెన్షనర్లకు రావాల్సి న డిఎ బకాయిలను తక్షణం చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షులు అబూబకర్, కార్యదర్శి కుల్లాయిబాబు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో జరిగిన కా ర్యక్రమంలో వారు మాట్లాడుతూ పెన్షన్లు నిర్ణీత కాలపరిమితిలో రాకపోవడంతో మందులకు డబ్బులు లేక చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పన్షనర్లకు హెల్త్‌కార్డులు ఇవ్వాలని, ఆదాయపన్ను మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామ్మోహన్, కోశాధికారి ఫకృద్ధిన్, లక్ష్మినారాయణరెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా 'భోగి' వేడుకలు

### -భోగి మంటలవద్ద చిన్నా, పెద్ద సందడి



భోగి మంటలవద్ద జనం

**ఉరవకొండ, జనవరి 14 ప్రభాతవార్త** సంక్రాంతి సంబరాల్లో భాగంగా శనివారం భోగి వేడుకలు ఉత్సాహంగా, వైభవంగా జరిగాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని వాడవాడల్లో చిన్నా పెద్దలు కలిసి తెల్లవారుజామున పాత వస్తువులతో భోగి మంటలువేసి కేరింతలు కొడుతూ సందడి చేశారు. అనాదిగా వస్తున్న నమ్మకం ప్రకారం రేగుపండ్లు, చెరకు ముక్కలు, బియ్యం, నువ్వులు, చిల్లర నాణేలు కలిపి కొత్త బట్టలు వేసి పిల్లలకు తలపై నుండి బోగిపండ్లు పోశారు. మహిళలు, బాలికలు తెల్లవారుజామునే లేచి ఇండ్లముందుర కళ్లాపిచల్లి రంగు రంగుల ముగ్గులు వేశారు. సాంప్రదాయ వంటలను వండుకొని కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి ఆనందంగా గడిపారు.

## సొంత స్థలాన్ని కబ్జా చేస్తామా..

### - రాజకీయ ఒత్తిళ్లతో దుష్ప్రచారం
### - ప్రతిపక్షంలో ఉన్నప్పుడే దర్జాగా ఉన్నాం
### - వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి



స్థలానికి సంబంధించిన పత్రాలను చూపుతున్న సుధాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి

**పెనుకొండ, జనవరి 14 ప్రభాతవార్త :** సొంత స్థలాన్ని కబ్జా చేశామంటూ కొందరు మాపై దుష్ప్రచారం చేస్తున్నారని పెనుకొండ నగర పంచాయితీ 1వ వార్డు కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పెనుకొండ పట్టణంలో 681 సర్వే నెంబర్‌లో నాతోపాటు శ్రీకాంత్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలు 16 సెంట్ల స్థలాన్ని కొనుగోలు చేశామన్నారు. ఈ స్థలంలో కొండాపురం వెళ్లేందుకు దారి ఉన్నదని ఇదే దారే కొనసాగించాలని కొందరు తమ పార్టీ వారే దుర్మార్గపు ఆలోచన చేస్తున్నారన్నారు. విలేజ్ ప్లాన్ ప్రకారం మా స్థలం పక్క నుంచి బండి దోవ అని ఉన్నదన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా మా స్థలంలోనే 30



కబ్జా చేశారంటూ ఆరోపిస్తున్న స్థలం ఇదే

అడుగుల వెడల్పు గల రోడ్డును వదిలామని ప్రజలు రాజమార్గంలా ఆ రోడ్డులో తిరగవచ్చు అన్నారు. ఈ విషయంపై హై కోర్టును సైతం ఆశ్రయించామని ఈ స్థలం రోడ్డు ఎటు ఉందో తేల్చాలంటూ మున్సిపల్ కమిషనర్, తహశీల్దారులకు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. అధికారులు వచ్చి భూమిని సర్వే చేశారు తప్పా ఆ నివేదికను ఉన్నతాధికారులకు ఇవ్వకుండా రాజకీయ నాయకులు మాట విని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. సొంత పార్టీ వారే మాపై కక్షగట్టి అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఒక పత్రికలో కబ్జా చేసారంటూ కథనాలు రాయించారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దర్జాగా పనులు చేసుకున్నామని అధికార పార్టీలో ఉన్నప్పటికీ తమ పనులు ఏమి చేయడం లేదని రాజకీయంగా ఎదుగుతున్న తమపై లేనిపోని అసత్య ఆరోపణలు చేసి తమను అబాసుపాలు చేయాలని చూస్తున్నారని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. చట్ట ప్రకారమే తాము వెళ్తున్నామని కబ్జాలు చేసే స్థాయికి దిగజారులేదని, కొనుగోలు చేసిన భూమిలోనే మేము ఎందుకు కబ్జా చేస్తామంటూ ఆయన ప్రశ్నించారు. ఇలాంటి తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని ఈ స్థలం విషయంలో ఎంతవరకైనా పోరాటం చేస్తామని వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని ఆయన అన్నారు.

## భంభంబాబా పూజలో పాల్గొన్న కరుణాకర్‌గౌడ్



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**గుడిబండ, జనవరి 13 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో భంభంబాబా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్తానిక సర్పంచు కరుణాకర్ గౌడ్ సాల్గొని భంభంబాబా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే భక్తులు భంభం బాబా స్వామివారికి ప్రత్యేక అలంకరణలతో పూజలు నిర్వహించి గుడిబండ పుర వీధులలో కళాశాలతో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్తుకూరు సర్పంచు జగదాంబ క్రిష్ణప్ప, సీనియర్ పాత్రికేయులు బిహెచ్ రాయుడు, వన్నప్ప, మధు, తిప్పేస్వామి, పుట్టరాజు, గోపి పాల్గొన్నారు.

## ఘనంగా భోగి వేడుకలు

**అగళి, జనవరి 14 ప్రభాతవార్త :** మండలంలో సంక్రాంతి సందర్భంగా భోగి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. పాత వస్తువులను వీధుల్లో వేసి భోగి మంటలను కాలనీ వాసులు అంతా చేరి జరుపుకున్నారు. ప్రతియేటా భోగి జనవరి 13న సంక్రాంతి 14న, కనుమ 15న వచ్చేది. నాలుగు సంవత్సరాలకోసారి ఈ విధంగా ఒక్క రోజు ఆలస్యంగా భోగి వస్తుందని క్యాలెండర్ల ద్వారా తెలుస్తుంది. ఈ భోగి సందర్భంగా వీధులన్నీ కిటకిటాలడాయి. ముఖ్యంగా చెరుకు గడలు, అనపకాయలు, గెనుసు గడ్డల కోసం ప్రజలు పోటీ పడ్డారు.

## భోగి మంటల్లో జీఓ నంబర్ 1 కాపీలు దగ్ధం చేసిన టీడీపీ

### -సైకో పోవాలి సైకిల్ రావాలంటూ ప్లకార్డుల ప్రదర్శన



జీఓ నంబర్ I ప్రతులను భోగి మంటల్లో దగ్ధం చేస్తున్న టీడీపీ నాయకులు

**ఉరవకొండ, జనవరి 14 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలి రోడ్లపై ధర్నాలు, ప్రదర్శనలు, బహిరంగ సభలపై ఆంక్షలు విధిస్తూ తీసుకొచ్చిన జీఓ నంబర్ 1 ప్రతులను టీడీపీ నాయకులు భోగి మంటల్లోవేసి దగ్ధం చేశారు. పటణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు శనివారం తెల్లవారుజామున భోగి మంటలువేసి అందులో జీఓ ప్రతులను దగ్ధం చేసి 'సైకో పోవాలి..సైకిల్ రావాలి' అన్న నినాదాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు నెట్టం రాంబాబు, ప్యారం కేశవానంద, గోవిందు, రామాంజినేయులు, కుమారస్వామి, వరప్రసాద్ తదితరులు మాట్లాడుతూ ప్రతిపక్షాల గొంతు నొక్కడం కోసం జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ 1ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబునాయుడు నాయకత్వం అవసరమన్నారు.

## ద్విచక్రవాహనం ఢీ కొనడంతో వాలంటీర్ మృతి



మృతి చెందిన వాలంటీర్ వినోద్

**కొత్తచెరువు, జనవరి 14, ప్రభావార్త :** మండల పరిధిలోని మైలేపల్లి గ్రామం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో చెన్నేకొత్తపల్లి మండలం గంగినేపల్లి గ్రామానికి చెందిన రాగిమేకల నరసింహులు, కృష్ణమ్మల కుమారుడు, వాలంటీర్‌గా పని చేస్తున్న నాగార్జున (23) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్‌ఐ కె.ఎం.లింగన్న అందించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వాలంటీర్ నాగార్జున, అతని మిత్రుడు వినోద్‌తో కలసి శుక్రవారం కొత్తచెరువులోని ఓ సినిమా థియేటర్‌లో నూతన సినిమాను వీక్షించి తమ స్వగ్రామానికి తిరిగి వెళుతుండగా, శుక్రవారం రాత్రి సుమారు 09:30 గంటల సమయంలో మైలేపల్లి గ్రామం సమీపంలో ధర్మవరం నుండి వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే 108లో పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకెళుతుండగా మార్గమధ్యలో నాగార్జున మృతి చెందినట్లు బంధువులు, పోలీసులు తెలియజేశారు. వినోద్‌కు కాలు విరగడంతో ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు బంధువులు తెలియజేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కె.ఎం.లింగన్న తెలియజేశారు.

03ATP14_03ATP14.qxd 14-01-2023 PM 10:22 Page 1



# అక్రమంగా సేకరించి కర్ణాటక తరలిస్తున్న 32 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత



పట్టుకున్న బియ్యాన్ని చూపుతున్న పోలీసులు

**అనంతపురం క్రైం, జనవరి 14 ప్రభాతవార్త**

అక్రమంగా రవాణాకు పాల్పడుతున్న లారీ, డ్రైవర్ బండి పవన్‌కుమార్‌ని పట్టుకుని అనంతపురం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రాప్తాడు పోలీసులకు అప్పగించారు. జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఇన్‌చార్జ్ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు అనంతపురం వి అండ్ ఇ డిఎస్పీ జి.వీరరావరెడ్డి పర్యవేక్షణలో సిఐ ఎం.రామారావు, హెచ్‌సి మారెన్న, హెచ్‌జి సోమశేఖర్, సిఎస్‌డిటి రాప్తాడు మండలంలకు రాబడిన సమాచారం మేరకు శనివారం అనంతపుర జిల్లా రాప్తాడు (విఅండ్ఎం) రాప్తాడు సర్కిల్ వద్ద దాడులు నిర్వహించి 32 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యంను లారీలను సీజ్ చేయడం జరిగింది. బండి పవన్‌కుమార్(22) రంగప్ప, ఇస్లాంపురం (వి), పెనుకొండ (ఎం), డ్రైవర్‌గా, కురుబ నరేష్, సోమందేపల్లి, బియ్యం యజమాని, కె.రాఘవేంద్ర తండ్రి అంజినప్ప, మారుతీనగర్, సోమందేపల్లి వాహన యజమానిగా గుర్తించడమైంది. రాప్తాడు, అనంతపురం పరిసర ప్రాంతాలకు చెందిన కార్డు హోల్డర్ల నుంచి తక్కువ ధరకు ప్రజా పంపిణీ బియ్యంను సేకరించి బంగారు పేట కర్ణాటక రాష్ట్రంలోని బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయించాలనే ఉద్దేశ్యంతో అక్రమంగా తరలిస్తున్నట్లు విచారణలో తేలింది. ఈసి చట్టం 1955లోని 6(ఎ) ప్రకారం తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవడం కోసం, పైన పేర్కొన్న ముగ్గురు నింధితులపై క్రిమినల్ కేసులు నమోదు చేయించడమైందన్నారు.

# బిజెవైఎం ఆధ్వర్యంలో 23, 24న కబడ్డీ పోటీలు



పోస్టర్ విడుదల చేస్తున్న బిజెపి నేతలు

**అనంతపురం సిటీ, జనవరి 14 ప్రభాతవార్త**

నేతాజీ సుభాష్‌చంద్రబోస్‌జయంతిని పురస్కరించుకుని బిజెవైఎం ఆధ్వర్యంలో ఈ నెల 23, 24 తేదీల్లో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్న బిజెపి యువ మోర్చ జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. కబడ్డీ పోటీల పస్టర్లను జిల్లా బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర యలోపోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య 75 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకుని నరేంద్రమోదీ ఆధ్వర్యంలోస్వాతంత్ర్య సాధనకు కృషి చేసిన మహనీయులను స్మరించుకుని కార్యక్రమాలను దేశ వ్యాప్తంగా చేపట్టడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే నేతాజా సుభాష్‌చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని రెండు రోజుల పాటుకబడ్డీ పోటీలను నిర్వహించడం జరుగుతోందన్నారు. మూడు విభాగాలలో జరుగుతున్న ఈ పోటీలకు ఆసక్తి గల వారు 9000744181 నెంబర్‌ను సంప్రదించాలని వారు సూచించారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

# అనంత మాంటిస్సోరి విద్యార్థుల ప్రతిభ



విజేతలుగా నిలిచిన విద్యార్థులు

**అనంతపురం టౌన్, జనవరి 14 ప్రభాతవార్త**

భారతదేశపు అతిపెద్ద స్కూల్‌ఎస్టాక్ కంపెనీ లీడ్, తమ లీడ్‌ఛాంపియన్‌షిప్ 2022 విజేతలను వెల్లడించింది. లీడ్‌పవర్డ్ స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన, జాతీయ స్థాయి వేదిక ఇది. లీడ్ ఛాంపియన్‌షిప్ 2022ను భారతదేశ వ్యాప్తంగా 3వేలకు లీడ్ భాగస్వామ్య స్కూల్‌లోని 1.2 మిలియన్ల 9వ తరగతిలోపు ప్రీ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు నిర్వహించారు. లీడ్ ఛాంపియన్ షిప్ 2022 విజేతల వివరాలు వెబ్‌సైట్‌లో పొందు పరిచారు. అనంతపూర్‌లోని మాంటిస్సోరి పెంగ్విన్ స్కూల్‌కు చెందిన దార్ల తనిషన్ను లీడ్ ఛాంపియన్షిప్ 2022 ప్రీ ప్రైమరీ విభాగంలో లీడ్ ఛాంపియన్ షిప్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండర్ సీఈఓ సుమిత్ మెహతా మాట్లాడుతూ.. లీడ్ ఛాంపియన్ షిప్ 2022 విజేతలకు హృదయపూర్వకంగా అభినందనలు తెలుపుతున్నానన్నారు. మాంటిస్సోరి పెంగ్విన్ స్కూల్‌కు చెందిన దార్ల తనిష్క్ మాట్లాడుతూ.. లీడ్ ఛాంపియన్ షిప్ 2022లో విజతలుగా నిలవడం ఆనందంగా ఉందని, మా టీచర్ల మద్దతు, మార్గనిర్దేశం కారణంగానే ఈ విజయం సాధ్యమైందన్నారు. మాంటిస్సోరి పెంగ్విన్ స్కూల్ డైరెక్టర్ నాగార్జున మాట్లాడుతూ.. మా విద్యార్థి దార్ల తనిష్క్ లీడ్ చాంపియన్ షిప్ 2022 వద్ద సాధజంచిన విజయం పట్ల సంతోషంగా ఉందన్నారు. లీడ్ ఛాంపియన్ షిప్ 2022 విజేతలకు 10 లక్షల రూపాయలకు పైగా విలువైన బహుమతులు లభించాయన్నారు. దాదాపు 8 వేల మంది విద్యార్థులు డిజిటల్ పార్టిషిపేషన్ సర్టిఫికెట్లను సైతం అందించారు.

# సంక్రాంతి ప్రతి ఇంట ఆనందం నింపాలి

**కాటిగానికాల్వ సర్పంచ్ శీలక శారద ఆదినారాయణరెడ్డి.**

**అనంతపురం రూరల్,జనవరి14ప్రభాతవార్త:**



శీలక శారద

సంక్రాంతి పండుగ అనంత రూరల్ మండలంలో నివాసించే ప్రతి ఇంట ఆనందం నింపాలని : కాటిగానికాల్వ సర్పంచ్ శీలక శారద ఆదినారాయణరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు, మండలంలోని వివిధశాఖఅధికారులకు, సిబ్బందికి, సచివాలయా ఉద్యోగులు, వలంటర్లీలు, కార్మికుల అందరి జీవితాల్లో ఈ సంక్రాంతి పండుగ సిరులతో పాటు ఆనంద హరివిల్లు వెదజల్లాలని ఆమె ఆకాక్షించారు.

# తిమ్మమ్మమర్రిమాను అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దాం...

**నంబులపూలకుంట, జనవరి 14, ప్రభాతవార్త**

మండల పరిధిలోని గూటిబైలు గ్రామంలో తిమ్మమాంబ బందు గణ బలిజ సేవా సమితి శుభసంకల్పన ఆధ్వర్యంలో ద్వితీయ వార్షికోత్సవ ఆత్మీయ సమావేశంకు మండల వ్యాప్తంగా ఉన్న బలిజ కుల సంఘనాయకులు సంక్రాంతి పండుగ సందర్భంగా తిమ్మమ్మమర్రిమాను వద్ద ఒక వేధిక ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గిరిధర్ రాయల్, శివప్రసాద్, భైరవప్రసాద్‌లు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో పేరుగాంచిన తిమ్మమ్మమర్రిమాను కొన్నివేల సంవత్సరాల నుండి ఈ మహావృక్షం వెలసి ప్రపంచంలో గిన్నీస్‌బుక్‌లో స్థానం సంపాదించుకోవడం మన అదృష్టంగా భావించాలి. ఈ మహావృక్ష అభివృద్ధి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమి పట్టించుకోకపోవడం చాలా బాధాకరం. కానీ ఇప్పుడు ఈ మహావృక్ష అభివృద్ధి కోసం పాటుపడుతున్న మన బలిజ కులాలకు ఎంతో కృషి చేయడంపై కొంత మంది రాజకీయ వ్యక్తులు అభివృద్ధిని అడ్డుకోవడం చాలా బాధాకరమన్నారు. 2012 సంవత్సరంలో తిమ్మమ్మమర్రిమాను ఎండోమెంట్ స్వాధీనం చేసుకోవడం ఒక జివో పాస్ చేయడం జరిగింది. కానీ అప్పటి నుండి రాజకీయ నాయకులు ప్రయత్నంచేయడం లేదు. కానీ ఇప్పుడు మన బలిజ సంఘం నాయకులు తిమ్మమ్మమర్రిమానును అభివృద్ధి చేయకూడదని ఇప్పుడు జీవోలు అంటూ ఎండోమెంట్ స్వాధీనం చేసుకోవాలని చెప్పడం జరుగుతున్నది కానీ ఈ విషయం మీద కోర్టుకు వెళ్ళి ఆ జిఓను రద్దు చేయాలని కోర్టులో పిటీషన్ దాఖలు చేశాంకానీ మన కులదేవత అయిన తిమ్మమ్మమర్రిమానును రక్షించుకునేందుకు అందరూ కలిసికట్టుగా నడవాలని తెలిపారు. మన బలిజ కుల సంఘం నాయకులు అన్ని రంగాలలో ముందుండాలని ఈ రోజు మనం అధికారంలో లేకపోవడం, ఐక్యతలేకపోవడం వలన తిమ్మమ్మమర్రిమాను అభివృద్ధి విషయంలో రాజకీయం చేయడం చాలా ధారుణమన్నారు.

# ఘనంగా భోగి మంటలు





తెల్లవారుజామున భోగి మంటలు వేస్తున్న ప్రజలు

**నల్లచెరువు, జనవరి 14, ప్రభాతవార్త:**

మకర సంక్రాంతి పండుగలో భాగంగా మండంలోని ప్రజలు పండుగ ముందు వచ్చు భోగి రోజున వేకువజామునే లేచి ఇంటి ముంగిట భోగి మంటు వేయడం జరిగింది. భోగి మంటలు వేస్తే ఇల్లు సిరి సంపదలతో ఉంటాయని ప్రజల గట్టి నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అదేవిధంగా గ్రామంలోని యువకులు భోగి పంటలకు స్వాగతం పలికిన జానపద నృత్యాలతో సంబరాలు నిర్వహించారు.

# శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయం నందు పార్వేటు మహోత్సవం

**నల్లచెరువు, జనవరి 14, ప్రభాతవార్త:**

మండల పరిధిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవస్థానం నందు మకర సంక్రాంతి పార్వేటు ఉత్సవంను నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈఓ రామాంజినేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మకర సంక్రాంతి పండగును పురష్కరించుకొని 16వ శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయ నందు ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, స్వామివారికి పాల పొంగులు, పులిపేరట, పానకం బండ్లు, పలు కార్యక్రమాలు నిర్వహించబడునని కావున వివిధ గ్రామాల నుండి గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పాలకమండలి సభ్యులు దేవరింటి భాస్కర్‌రెడ్డి, ఆలయ అర్చకులు తెలిపారు. పార్వేట ఉత్సవంకు వచ్చు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు.

# ముస్లింలు ఉచిత సామూహిక వివాహాలకు దరఖాస్తు చేసుకోండి

**కదిరి, జనవరి 14 ప్రభాతవార్త**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఖాజీ

కదిరి ప్రాంతంలోని నిరుపేద ముస్లింలు ఉచిత సామూహిక వివాహాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని కదిరి తాలూకా ప్రభుత్వ చీఫ్ ఖాజీ సయ్యద్ అబ్దుల్ మన్నన్ పేర్కొన్నారు. శనివారం తన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ.. ముస్లిం నిరుపేద వధువరులు ఈ నెల ఆఖరి వరకు ఉచిత వివాహాల కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పెండ్లికుమారుని, కుమార్తె ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డులు, పెళ్లికుమార్తె, పెళ్లికుమార్తె పాసుఫోటోలు, ఎన్ఓసి, వయస్సు దృవీకరణ పత్రం దరఖాస్తుకు జత చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వధువుకు 18 సంవత్సరాలు, వరుణికి 21 సంవత్సరాలు ఉండాలని, వివాహం అయినంతరం దంపతులకు ఉచితంగా ఖురాన్, రిహాల్, జానీమార్ట్, దంపతులకు బట్టలు, పెళ్లికుమార్తెకు బంగారు కళ్లి, కాళ్లకు పట్టీలతోపాటు ఉచితంగా నిత్యావసర సరుకులు అందిస్తామన్నారు. ఇతర వివరాలకై 9440361782కు సంప్రదించాలని ప్రభుత్వ ఖాజీ తెలిపారు.

# భోగి మంటల్లో జీవో I ప్రతులను దగ్ధం



జీవో ప్రతులను దగ్ధం చేస్తున్న టీడీపీ నాయకులు

**కదిరి, జనవరి 14 ప్రభాతవార్త**

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు వస్తున్న ప్రజాధరణ చూసి ఓర్వలేకనే వైసీపీ ప్రభుత్వం జీవో నెంబర్ 1ని తీసుకొచ్చారని కదిరి తెలుగు దేశ ంపార్టీ నాయకులు విమర్శించారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు తెలుగు దేశంపార్టీ పట్టణ అధ్యక్షులు ఇర్ఫాన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని టవర్‌క్లాక్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 1 ప్రతులను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. మూడు రాజధానులు వద్దు.. సైకో పాలన పోవాలి సైకిల్ రావాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చంద్రశేఖర్, రాజశేఖర్, హరి, నాగరాజు, గోపాల్, మహిళా నాయకురాళ్ల రమణమ్మ, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

# పి.యాలేరు ముత్యాల ముగ్గులతో మురిసింది..!



ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళల గ్రూప్,మహిళలు వేసిన ముగ్గులు

**ఆత్మకూరు జనవరి 14 ప్రభాతవార్త**

పి.యాలేరు గ్రామం ముత్యాల ముగ్గులతో మురిసింది.ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది.పి.యాలేరు గ్రామంలో గల క్రికెట్ ప్రాంగణంలో ఒకరోజు ముందే సంక్రాంతి శోభ కనిపించింది.తెలుగు సంస్కృతి,సంప్రదాయాలు కొనసాగింపులో భాగంగా పి.యాలేరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ నాయకులు యన్నం అంథోనిరెడ్డి,శ్రీలతరెడ్డి దంపతులు ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో పాల్గొనడానికి మండల వ్యాప్తంగా గల మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఉదయం 8 గంటలకే పోటీలు జరిగే ప్రాంగణం మహిళతో కళకళలాడింది. అందమైనా రంగులతో అలంకరించిన చుక్కల ముగ్గులు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ముగ్గుల పోటీల నిర్వహురాలు శ్రీలతరెడ్డి మాట్లాడుతూ అంతరించిపోతున్న సంప్రదాయాలను కాపాడుకోవడం మన బాధ్యత అన్నారు.సంక్రాంతి పండుగ అంటేనే తెలుగువారి ఇళ్ళల్లో సందడి నెలకొ ంటుందన్నారు. ఇంటి ముందు ముగ్గుల వేసి గొబ్బెమ్మలను అలంకరించడం మన సంప్రదాయమన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల్లో సైన్సు ఇమిడి ఉందన్నారు.15వ తేదిన పి.యాలేరు గ్రామ ప్రజలకు మాత్రమే సంప్రదాయా ఆటల పోటీలు నిర్వహిస్తామన్నారు.అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.మొదటి విజేత స్వాతికి 50 వేలు,రెండవ విజేత జయలక్ష్మికి 30వేలు,మూడవ విజేత అమితకు 20 వేలు,నాలుగవ విజేత శిల్పకు 15వేలు,ఐదవ విజేత ప్రమీలకు 10వేలు,ఆరవ విజేత స్వప్నకు 5వేలు అందజేశారు.ముగ్గుల పోటీలకు మొదట 6 బహుమతులు ఇవ్వాలని ప్రకటించిన ఉత్సహంతో ఎక్కువ మంది మహిళలు పాల్గొనడంతో పాల్గొన్న మహిళలు నిరుత్సాహం కాకుండా మరో 10 మందికి అదునంగా బహుమతులు ఒక్కొక్కరికి 5వేలు రూపాయలు ప్రకారం అందజేశారు.దీంతో పోటీల్లో పాల్గొన్న మహిళలు శ్రీలతరెడి ్డ కి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైకో పోవాలి సైకిల్ రావాలి

**-ఆలం నరసానాయుడు**



జిఓనెంబర్-1 కాపీలను భోగిమంటల్లో వేస్తున్న దృశ్యం

**నార్పల రూరల్, జనవరి 14 ప్రభాతవార్త**

సైకో ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ నెంబర్-1కు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం రాష్ట్ర కార్యదర్శి, శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ఆలం నరసానాయుడు ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ జిఓ నెంబర్-1 కాపీలను భోగి మంటల్లో వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 27వతేదీన నుండి పాదయాత్ర చేస్తుండడంతో వైసిపి ప్రభుత్వానికి వణుకు పుట్టి జిఓ నెంబర్-1 తీసుకొచ్చి పాదయాత్రను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ ఎర్రినాగప్ప, మండల అధ్యక్షులు పిట్టు రంగారెడ్డి, రాఘవనాయుడు, మాజీ జెడ్‌పిటిసి జాఫర్‌వలి, సర్పంచు వెంకటనారాయణమ్మ, తెలుగుయువత కార్యదర్శి చంద్రబాబునాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు పిఎల్ లక్ష్మినారాయణ, టి.కుళ్లాయప్ప, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భోగిమంటల్లో జీఓ నెంబర్ I పత్రాలు

**తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు**

**శింగనమల, జనవరి 14 ప్రభాతవార్త**



జీవో పత్రాలను తగలబెడుతున్న దండు శ్రీనివాసులు

మండల పరిధిలోని నాగలగుడ్డం తాండా వద్ద వెలిసిన గంగమ్మ గుడి వద్ద తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం జీవో నెంబర్ 1పత్రాలను భోగిమంటల్లో వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాలను అడ్డుకునేందుకే చీకటి జీవోను తెచ్చిందని, వెంటనే ఆ జీవోను నిలిపివేయాలన్నారు. సంక్రాంతి అంటే అభ్యుదయం, సంస్కృతి పరంగా పురోగతిని ఆశిస్తూ వచ్చే పండుగ సంక్రాంతి పండుగ అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, ఎం.ఆదినారాయణ, బిసి సెల్ బండి పరుశురామ్, మహ్మద్ గౌస్, బెస్త అమర్‌నాథ్, రంగస్వామి, ప్రసాద్‌నాయక్, అంజినాయక్, పుల్లయ్య, పవన్, అక్బర్, కదిరప్ప, ప్రవీణ్, అనిల్, నందు, అభినయ్, రమణ, దాసరి రాధాకృష్ణ, రామాంజి, ఆదిశేషు, వన్నూరప్ప, ఉపసర్పంచు ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షులు జింకల వెంకటరమణ, లక్ష్మానాయక్, నగేష్‌నాయక్, అనిబియనాయక్, రమేష్‌నాయక్, డిష్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెం.Iని వెంటనే రద్దు చేయాలి

**శింగనమల, జనవరి 14 ప్రభాతవార్త**



జీవో పత్రాలను భోగిమంటల్లో వేస్తున్న దేగల

ప్రతిపక్షాలను అడ్డుకునే చీకటి జీఓ 1ని వెంటనే రద్దు చేయాలని కోరుతూ తెలుగు దేశం పార్టీ జ్యాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, టూ మెన్ కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ వద్ద భోగిమంటల్లో జీవో నెంబర్1 కాపీలను తెలుగు దేశ ంపార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేసి దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, టిడిపి నేతలు నాగముని, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ, ముంతా వెంకటేష్, చెంద్రాయుడు, కోయగూర పెద్దన్న, శంకర్, గుర్రప్ప, ఎం.ఎరిస్వామి, సుధాకర్, అంజి, హరి, ఫకృద్దీన్, తరిమెల చిరంజీవి, సుదర్శన్‌నాయక్, చంద్రనాయక్, రవి, లక్ష్మణ్, దాల్ వీరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందేలు,జూదం ఆడితే కఠిన చర్యలు

**ఆత్మకూరు జనవరి 14 ప్రభాతవార్త**

మండలంలో సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు,పేకాట వంటి జూదాలు నిషేదమని,అతిక్రమించి జూదాలు ఆడితే వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు ఎస్ఐ రంగడు యాదవ్ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అసాంఘీక కార్యకలాపాలు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. కోడిపందాలు,పేకాట ఎక్కడ నిర్వహించకుండా ఉండేందుకు అన్ని గ్రామాల్లో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేపడుతున్నామన్నారు.అసాంఘీక కార యక్రమాలు జరగకుండా ఉండేందుకు ప్రజలు సహరించాలని కోరారు.పండగరోజు ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకుంటా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని తెలిపారు. అదే విధంగా మండల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు ఎస్ఐ పోలీసుశాఖ తరపున తెలియజేశారు.

# ధోబిఘాట్ స్థలాన్ని కబ్జా చేయాలని చూస్తే ఖబడ్దార్

**- ఎపి రజక వృత్తిదారుల సమాఖ్యరాష్ట్ర కార్యదర్శి లింగమయ్య**



దోబీఘాట్‌ను చూపుతున్న ఎపి రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి లింగమయ్య తదితరులు

**అనంతపురం, జనవరి 14 ప్రభాతవార్త బ్యూరో**

రజక వృత్తిదారుల జీవనోపాధికి ఉపయోగపడే దోభిఘాటల్‌లపై కబ్జా దారులు కన్నేస్తే ఊరుకునేది లేదని ఏపి రజక చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి లింగమయ్య పేర్కొన్నారు. ఈ మేరకు అనంతపురం రూరల్ పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో ధోభిఘాట్ స్థలాన్ని రజక వృత్తిదారుల నాయకులతో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దోభిఘాట్ స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు. ఇంటిల్లిపాదిమురికి గుడ్డలను శుభ్రం చేసే రజకుల దోబి ఘాట్ స్థలాన్ని కబ్జా చేయడం చాలా బాధాకరమన్నారు. ధోభిఘాట్ స్థలాన్ని ఇతరులు కబ్జా చేయకుండా రజకులకు స్వాధీనం అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశ్యారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా రజకులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోలన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపి రజక వృత్తిదారుల జిల్లా కార్యదర్శి హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు నాగప్ప, జిల్లా అధ్యక్షులు నాగభూషణం పలువురు రజకులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ప్రతి ఇంట సిరులు నింపాలి

**అనంత తహశీల్దార్ శ్రీధరమూర్తి**

**అనంతపురం రూరల్,జనవరి14ప్రభాతవార్త:**



శ్రీధరమూర్తి

సంక్రాంతి పండుగ అనంత రూరల్ మండలంలో నివాసించే ప్రతి ఇంట సిరులు, ఆనందం నింపాలని అనంత తహశీల్దార్ శ్రీధరమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమండలంలోని ప్రజలకు, పాత్రికేయులకు, మండలంలోని వివిధశాఖ అధికారులకు, సిబ్బందికి,సచివాలయా ఉద్యోగులు, వలంటర్లీలకు అందరి జీవితాల్లో ఈ సంక్రాంతి పండుగ సిరులతో పాటు ఆనంద హరివిల్లు వెదజల్లాలని ఆయన ఆకాంక్షించారు.

# సంక్రాంతి అందరి జీవితాల్లో ఆనందం నింపాలి

**ఏఓ వెంకటేశ్వరప్రసాద్.**

**అనంతపురం రూరల్,జనవరి14ప్రభాతవార్త:**



వెంకటేశ్వరప్రసాద్

సంక్రాంతి పండుగ అనంత రూరల్ మండలంలో నివాసించే ప్రతి ఒక్కరి జీవితాల్లో సిరులు,ఆనందం నింపాలని అనంత ఏఓ వెంకటేశ్వరప్రసాద్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు, పాత్రికేయులకు, వివిధశాఖ అధికారులకు,సిబ్బందికి, సచివాలయా ఉద్యోగులు, వలంటర్లీలు,రైతుల అందరి జీవితాల్లో ఈ సంక్రాంతి పండుగ సిరులతో పాటు ఆనంద హరివిల్లు వెదజల్లాలని ఆయన ఆకాంక్షించారు.

# సంక్రాంతి ప్రతి ఇంట సిరులు నింపాలి

**కట్టకిందపల్లి సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి.**

**అనంతపురం రూరల్,జనవరి14ప్రభాతవార్త:**



సంక్రాంతి పండుగ అనంత రూరల్ మండలంలో నివాసించే ప్రతి ఇంట సిరులు,ఆనందం నింపాలని కట్టకిందపల్లి సర్పంచ్ బోనగిరి శోభ వరప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగాఆమెమాట్లాడుతూ గ్రామం లోని ప్రజలకు, మండలంలోని వివిధశాఖ అధికారులకు, సిబ్బందికి,సచివాలయా ఉద్యోగులు, వలంటర్లీలు, కార్మికుల అందరి జీవితాల్లో ఈ సంక్రాంతి పండుగ సిరులతో పాటు ఆనంద హరివిల్లు వెదజల్లాలని ఆమె ఆకాంక్షించారు.

# సంక్రాంతి ప్రతి ఇంట సంతోషం నింపాలి

**రుద్రంపేట సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్**

**అనంతపురం రూరల్,జనవరి14ప్రభాతవార్త:**



సంక్రాంతి పండుగ అనంత రూరల్ మండలంలో నివాసించే ప్రతి ఇంట సంతోషం నింపాలని రుద్రంపేట సర్పంచ్ సుగాలి పద్మావతి ఆది నారాయణ నాయక్ తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు, మండలంలోని వివిధశాఖ అధికారులకు,సిబ్బందికి,సచివాలయా ఉద్యోగులు, వలంటర్లీలు,కార్మికుల అందరి జీవితాల్లో ఈ సంక్రాంతి సిరులతో పాటు ఆనందం,సంతోష హరివిల్లు వెదజల్లాలని ఆమె ఆకాంక్షించారు.

# అరెస్టును ఖండించిన సిపిఐ నేతలు



పోలీసుల అదుపులో సిపిఐ నాయకులు

**శింగనమల, జనవరి 14 ప్రభాతవార్త**

సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు శనివారం జీవో నెంబర్ 1 ప్రతులను భోగిమంటల్లో దగ్ధం చేయాలని వెళ్తున్న సీపీఐ నేతలను పోలీసులు అరెస్టు చేయడాన్ని సిపిఐ నేతలు తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ వద్ద జీవో నెంబర్ ప్రతులను దగ్ధం చేయడానికి వెళ్తున్న ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నప్ప యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు మధుయాదవ్, చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ మెంబర్ నేసే మధు, మండల కార్యదర్శి రామాంజినేయులు, సహాయ కార్యదర్శి ఓబులపతి, కోనప్పును, అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరించడాన్ని వారు ఖండించారు.

# ఎస్పీ ఆదేశాలతో విస్తృత తనఖీలు

**అనంతపురం క్రైం, జనవరి 14 ప్రభాతవార్త**



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

జిల్లాఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు పోలీసులు సంక్రాంతి పండుగ పురస్కరించుకుని పలు చర్యలు చేపట్టారు. భోగి, సంక్రాంతి, కనుమ ఈ మూడు రోజులు సాంప్రదాయ ఆటలపై మాత్రమే దృష్టి పెట్టేలా గ్రామ సభల ద్వారా ప్రజల్ని చైతన్యం చేస్తున్నారు. కోడి పందేలు, పేకాట తదితర జూదాలు జోలికెళ్లవద్దని గ్రామాల్లో దండోరాలు వేయిస్తున్నారు. కోడి పందేల కేసుల్లో ఉన్న పాత నింధితులను పందేల వైపు వెళ్లవద్దని హెచ్చరిస్తున్నారు. కోడి పందేలు జరిగే వీలున్న అటవీ, నదీ పరివాహక ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. గ్రామాలలో ప్రశాంతంగా ఈ పండుగను నిర్వహించుకునేలా పరిస్థితులు కల్పించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావు లేకుండా ముఖ్య పట్టణాలలోని లాడ్జిలు తనిఖీలు చేస్తున్నారు. అమనుమానితులను ప్రశ్నిస్తున్నారు.

# సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన నార్పల సత్యనారాయణరెడ్డి

**నార్పల రూరల్, జనవరి 14 ప్రభాతవార్త**



నార్పల మండల ప్రజలకు నార్పల సత్యనారాయణరెడ్డి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ ఆనందంగా అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో సుఖ సౌఖ్యాలతో ప్రశాంతంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

04ATP13_04ATP13.qxd 14-01-2023 PM 10:28 Page 1



# అంగరంగవైభవంగా శ్రీ గోదాదేవి కళ్యాణం




శ్రీ గోదాదేవి కళ్యాణోత్సవం వేషధారణలో చిన్నారి., విశేష అలంకరణలో శ్రీవార్లు

**గుంతకల్లు, జనవరి 14 ప్రభాతవార్త**

తెలుగుదనం ఉట్టిపడుతూ ప్రతి ఇంటా రంగవల్లికలతో తెలుగు సాంప్రదాయం ఉట్టిపడే విదంగా కుటుంబసభ్యుల, బంధువుల సమిష్టి కలయికలతో జరుపుకునే విశిష్టత గల పండువ సంక్రాంతి. ఈ పండువ ప్రత్యేకత మూడు రోజుల పాటు సాగే సంక్రాంతి పండువలో భాగంగా మొదటిరోజు భోగి, రెండవరోజు ఉత్తరాయణ పుణ్యకాలం స ంక్రాంతి, మూడవరోజు కనుమపండువలుగా ప్రజలు జరుపుకుంటారు. కాగా భోగి పండువ రోజున శ్రీ వేంకటేశ్వరస్వామి వారితో శ్రీ గోదాదేవి అమ్మవారి కళ్యాణం జరిగిన రోజుగా ఇతిహాసాల ప్రతీతి. భోగి పండువ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కలియుగ వైకుంఠంగా పిలువబడుతున్న తిరుపతి తిరుమల దేవస్థానంలో జరుగుతీరున శనివారం పట్టణంలోని రాజేంద్రనగర్‌లో నిర్మితమైన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో శ్రీ గోదాదేవి కళ్యాణం భక్తుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణోత్సవంను పురస్కరించుకుని ఆలయ అర్చకబృందం నేతృత్వంలో ఆలయంలోని కళ్యాణమండపంలో ప్రత్యేక వేదికపై శ్రీవార్ల ఉత్సవమూర్తులను ఉపస్థితింపచేసి విశేషపూజలతో అభిషేకాల అనంతరం విశేష ఆభరణాల,పుష్పములతో అలంకరణ గావించారు. తదుపరి సాంప్రదాయబద్ధంగా వేదమంత్రాల నడుమ శ్రీవారితో శ్రీ గోదాదేవి అమ్మవారి కళ్యాణం అంగరంగవైభవంగా నిర్వహించారు. శ్రీస్వామి వార్ల పూజాధి, కళ్యాణోత్సవ కార్యక్రమాలను వందల సంఖ్యలో భక్తులు హాజరై నేత్రానందకరంగా దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు శ్రీ స్వామివారి ప్రసాదంగా పంచామృతంతో పాటు విందును ఏర్పాటుచేశారు. అంతకు ముందు గర్భాలయాలలో శ్రీ స్వామివారి,భూదేవి, గోదాదేవి అమ్మవార్ల మూలవరులకు ఉదయం యధాప్రకారం ధనుర్మాసం పూజలను నిర్వహించారు. ఈక్రమంలో దేవస్థానంలో జరుగుతున్న గోదాదేవి కళ్యాణంలో పాల్గొను, తిలకించే భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకబృందం మాట్లాడుతూ ధనుర్మాసంను పురస్కరించుకుని ధనుర్మాసపూజ,శ్రీవారికి శ్రీగోదాదేవి మంగళహారతులు, కూడారై ఉత్సవం, శ్రీ గోదాకళ్యాణం తదితర కార్యక్రమాలలో పాల్గొన్న వారికి కోరినకోరికలు సిద్ధిస్తాయన్న ప్రతీతి ఉందన్నారు. ముఖ్యంగా ఈ కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న కన్యలకు శీఘ్రముగా వివాహం,మంచి వరుడు భర్తగా పొందుతారనే నానుడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు భాస్కర్‌రంగయ్య, కార్యదర్శి నారాయణస్వామి, రమేష్‌రెడ్డిలతో పాటు జయంతి వెంకట్,సుదర్శన్‌బాబు,నాగభూషణం,వెంకటేశ్వర్లు,ప్రవీణ్, గోదాదేవి భక్తమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటీష్ కాలం నాటి జీవోలను జీవో నెంబర్ 1ని భోగిమంటల్లో వేసి దగ్ధం చేసిన మాజీ ఎమ్మెల్యే ఉన్నం

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 14 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు శర్మస్, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు గోళ్ల వెంకటేషులు ఆధ్వర్యంలో బ్రిటీస్ కాలం నాటి చీకటి చట్టాలను రద్దు చేయాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, చౌళం మల్లికార్జున, ఉన్నం మారుతి చౌదరి, నాయకులు, కార్యకర్తలతో కలిసి భోగిమంటల్లో జీవో నెంబర్ 1ని కాపీలను దగ్ధం చేశారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు ఆర్జి శివశంకర్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, మాజీ రాష్ట్ర కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ డీకె రామాంజినేయులు, ఉన్నం ఉదయ్‌భాస్కర్‌చౌదరి, మాజీ జడ్పిటిసి కొల్లాపురప్ప, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, గరికపాటి సురేష్, మాజీ పట్టణప్రధాన కార్యదర్శి ఒంటిమిద్ది తలారి సత్తి, మాజీ అక్కమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందరాజులు, జీఎల్ హరికృష్ణ, ఉటంకి రామాంజినేయులు, కొత్తూరు గ్రామ కమిటీ అధ్యక్షులు కర్లకుంట ఆంజినేయులు, పాలబండ్ల రామన్న, గౌని మంజునాథ్‌రెడ్డి, మాజీ సర్పంచు వన్నూరనప్ప, షామీర్, బసవరాజు, మధు, సాయి, శ్రీకాంత్, రఘు, రామాంజినేయులు, ఎర్రిస్వామి, ఓబులప్ప, సాంబశివ, బండిగోపాల్, శ్రీధర్, కునేసాయినాథ్, నాగభూషణ, రాము, గూబనపల్లి బుజ్జి, నరేష్, ఏకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామివారికి ప్రత్యేక పూజలు



**బొమ్మనహళ్, జనవరి 14 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రమైన ఆంజినేయస్వామి ఆలయంలో శనివారం సంక్రాంతి భోగి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు , వెండి కవచం, సువర్ణ కిరీటం అలంకరించి కుంకుమార్చన, తమలపాకు పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు అనిల్‌స్వామి తెలిపారు. స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేసినట్లు ఆలయ అన్నదాన కమిటీ అధ్యక్షులు ఆంజినేయులు తెలిపారు. ఆలయంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు గ్రామ సర్పంచు పరమేశ్వర తెలిపారు.

భక్తుల దర్శనార్థం ఆలయంలో కొలువైన మూల విరాట్

# భోగిమంటల్లో చీకటి జీవో కాపీలు



జీవో నెంబర్ 1 ప్రతులను దగ్ధం చేస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 14 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం ఎన్టీఆర్ కార్యాలయం మందు తెల్లవారు జామున తాజాగా ప్రభుత్వం తెచ్చిన చీకటి జీవో కాపీలను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్‌మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన తేదేపా నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలోపాల్గొనగా సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ ఎన్టీఆర్ విగ్రహం ముందు ప్లకార్డులు పట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ప్లకార్డులతోపాటు నెంబర్‌వన్ జీవో కాపీలను కూడా భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర్‌నాయుడు మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న ఆ ప్రజాస్వామిక చర్యలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ దొడగట్ట నారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ డిష్ మురళీ, తలారి సత్యప్ప, పట్టణ ప్రధాన కార్యదర్శి బిక్క గోవిందరాజులు, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ శ్రీరాములు, కళ్యాణదుర్గం రూరల్ ప్రధాన కార్యదర్శిమల్లికార్జున, గోళ్ల ఎంపిటిసి ఓబయ్య, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి విరుపాక్షి, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి ఎరుకుల హరి, కొంగర తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17న " స్పందన "

**శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రతి సోమవారం జిల్లాకలెక్టర్‌కార్యాలయం నందు నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించినందున ఈనెల 17న మంగళవారం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులోనే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, కావున జిల్లా నలుమూలల నుండి విచ్చేసే అర్జీదారులు ఈ మార్పును గమనించి సోమవారం కాకుండా మంగళవారం ఉదయం 09:30 గంటల నుండి వారి వారి సమస్యలపై వినతుల రూపంలో అందజేయాలని ఆయన కోరారు. అర్జీదారులు తమ అర్జీతో పాటు ఆధార్ కార్డు నకలు, ఫోన్ నెంబర్, తప్పనిసరిగా జతపరచాలని, ప్రతి ఒక్కరూ మాస్కు తప్పనిసరిగా వేసుకురావాలని, సామాజిక దూరం పాటించవలసిందిగాకోరారు.

## మృతిచెందిన యువకునికి నివాళులు

**అగళి, జనవరి 14 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని నర్సేగౌడనపాళ్యానికి చెందిన కిషోర్ (25) రోడ్డుప్రమాదంలో శుక్రవారం రాత్రి మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. శనివారం ఉదయం మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించగా జడ్పిటిసి ఉమేష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ద్విచక్ర వాహనంలో బెంగుళూరు నుంచి సంక్రాంతి పండుగకు వస్తుండగా అడ్డంగా ఆవు రావడం, ఇతను రోడ్డుపై పడటం జరిగింది. కానీ రోడ్డుపై పడిన కిషోర్‌ను బస్సు గుద్దుకెళ్లినట్లు తాజాగా తెలిసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి న్యాయం చేయాలని మృతుని కుటుంబం తరుపున జడ్పిటిసి ఉమేష్ డిమాండ్ చేశారు.



నివాళులు అర్పిస్తున్న జడ్పిటిసి

# ప్రహరీగోడ నిర్మాణ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కేతిరెడ్డి



ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జనవరి 14 ప్రభాతవార్త**

పట్టణంలోని జామియామస్జీద్ ప్రహరీగోడ నిర్మాణ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి శనివారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా నిర్వహించిన ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌కమీషనర్ జబ్బార్‌మియా, రెండవ వార్డు వైసిపి కౌన్సిలర్ ఫయాజ్‌బాష, జామియా మస్జీద్ ఇమా o సుల్తాన్‌మొద్దీన్, వక్ఫ్ బోర్డు ప్రెసిడెంట్ షాషావలి, వైస్‌ప్రెసిడెంట్ మహబూబ్‌బాష, మతపెద్దలు, వక్ఫ్‌బోర్డు సభ్యులు, జామియా మస్జీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శివాలయానికి రూ.50 వేలు విరాళం



కమిటీ సభ్యులకు విరాళం అందచేస్తున్న వేణుగోపాల్‌రెడ్డి

**హిందూపురం టౌన్, జనవరి 14 ప్రభాతవార్త**

పట్టణంలోని త్యాగరాజనగర్‌లో పునర్‌నిర్మిస్తున్న శివాలయానికి వైకాపా మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి 50,116 రూపాయలను శనివారం విరాళంగా కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయాన్ని రాతి కట్టడంతో అద్భుతంగా నిర్మిస్తున్నారని ఆలయ నిర్మాణానికి తన సహకారం వుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్, చరణ్, జగదీష్, గోవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భోగి మంటల్లో ప్రభుత్వ జీవో ప్రతులను తగలబెట్టిన తెదేపా నాయకులు



భోగి మంటల్లో జీవో ప్రతులను తగలబెడుతున్న తెదేపా నాయకులు

**పుట్టపర్తిటౌన్, జనవరి 14, ప్రభాతవార్త**

సంక్రాంతి భోగి మంటల్లో ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 1ని, టిడిపి నాయకులపై పెట్టి అక్రమ కేసుల ఎఫ్ఐఆర్ ప్రతులను ఆ పార్టీ నాయకులు తగలబెట్టారు. శనివారం తెల్లవారుజామున టిడిపి కార్యాలయం ముందు ప్రతులను తగలబెట్టి రాష్ట్రంలో సైకో పాలన పోవాలంటే సైకిల్ రావాలని, చీకటి జోవోలను రద్దు చేయాలని, అక్రమ కేసులు తొలగించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతిపక్షాల గొంతు నొక్కి జీకటి జోవోను ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు తొలగించాలని, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వర్గాలపై దాడులు, అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. మహిళలపై అత్యాచారాలు, మానభంగాలు అధికమయ్యాయని, వారికి రక్షణ కరువైందన్నారు. ముఖ్యమంత్రి జగన్ సైకోపాలన సాగిస్తున్నారని, అన్ని వర్గాలకు రక్షణ భద్రత, అభివృద్ధి కావాలంటే తిరిగిటిడిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కన్వీనర్ రామాంజినేయులు, నాయకులు సామకోటి ఆదినారాయణ, చిమిరాల సుధాకర్, ఉమాపతి, ఈశ్వర్ రెడ్డి, తెలుగుయువత నాయకులు జయప్రకాష్, అంబులెన్స్ రమేష్, గంగాధర్, మాల మనోహర్ తదితరలు పాల్గొన్నారు.

## జీవో ప్రతులను తగలబెట్టిన తెదేపా నాయకులు



జీవో ప్రతులను దగ్ధం చేస్తున్న తెదేపా నాయకులుదృశ్యం

**కొత్తచెరువు,జనవరి 14,ప్రభాతవార్త**

మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన సభలకు భారీ ఎత్తున ప్రజలు వస్తుండడం చూసి ఓర్వలేని ఈ ప్రభుత్వం అర్ధరాత్రి చెత్తజీవోలను విడుదల చేస్తోందని నిరసన వ్యక్తం చేస్తున్న కొత్తచెరువు తెదేపా నాయకులు సదరు జీవో ప్రతులను భోగిమంటల్లో తగుల బెట్టి నిరసన వ్యక్తం చేశారు. శనివారం మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీనాయకులు, మహిళలు కొత్తచెరువమ్మ దేవాలయం వద్ద సదరు జీవో ప్రతులను భోగిమంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి సాలక్కగారి శ్రీనివాసులు, టౌన్ కన్వీనర్ ఒలిపి శ్రీనివాసులు, మహిళా కార్యదర్శి మాధవి, నగమణి, గాజుల చంద్రమోహన్, నల్లమాడ శంకర్, పెద్దన్న, కుంచపు వెంకటేష్, మైలేపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్‌టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత

**కనగానపల్లి, జనవరి 14 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వేపకుంట గ్రామంలో శనివారం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఎనుమలపల్లి టీమ్‌కు చెందినవారు విన్నర్‌కాగా కప్‌తోపాటు12వేల రూపాయలనగదు అలాగేవేపకుంట టీంకురన్నర్ కప్‌తోపాటు 6వేల రూపాయలను రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సహకారంతో స్థానిక వైసీపీ నాయకులు వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు నామాల పద్మావతి, నారాయణరెడ్డి, హైస్కూల్ చైర్మన్ దివిటి సోమశేఖర్, వైసీపీ నాయకులు కృష్ణారెడ్డి, సోమయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న వైసీపీ నాయకులు

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోపాల్గొన్న మంత్రి



గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి ఉషాశ్రీ చరణ్

**కుందుర్పి, జనవరి 14 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నిజవల్లి గ్రామ పంచాయితీకి చెందిన వెంకటంపల్లి గ్రామంలో ఎపి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె గడపగడకు తిరుగుతూ గ్రామ ప్రజలతో మాట్లాడి వారికి అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ అక్కడ నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మా గ్రామంలో పవిత్రంగా వెలిసిన శ్రీరామచంద్రుని రథమును నిలుపుటకు ఒక సామాజిక భవనమును మంజూరు చేయాలని కోరగా మంత్రి అందుకు స్పందిస్తూ రూ.5 లక్షలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం మాకు బోరు బావి నుంచి తాగు నీరను చెరువు నీటితో కలుషితమై అపరిశుభ్రంగా వస్తున్నావని ఈ నీటిని తాగలేమని తమ ఆవేదనను మంత్రికి వివరించారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎంపిడిఓని ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జగనన్న ప్రజా సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా అని అడగగా అందరి నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో తహశీల్దారు విజయకుమారి, మండల అభివృద్ధి అధికారి నారాయణస్వామి, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మండల పోలీస్ ఎస్ఐ కృష్ణమూర్తి, మండల వైకాపా కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి, సర్పంచు ప్రభాకర్, సచివాలయ కన్వీనర్ నాగలక్ష్మి, గ్రామ సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది రెవెన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు అందరూ పాల్గొని మంత్రికి భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కల్పలత రెడ్డి ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం కదిరి ప్రాంతానికి గర్వకారణం

**- ఆత్మీయ సన్మాన సభలో ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి**




ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు గజమాలతో సత్కరిస్తున్న ఉపాధ్యాయులు , సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**కదిరి, జనవరి 14 ప్రభాతవార్త**

కృష్ణ, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కల్పలత రెడ్డి ఎన్నిక కావడం కదిరి నియోజకవర్గానికి గర్వకారణమని కదిరి ఎమ్మెల్యే డా.పి.వి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో వైఎస్ఆర్ టిఎఫ్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు మా ప్రాంత వాసులను గుర్తించి ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషించ దగ్గ విషం అన్నారు. తలుపులమండలం వాస్తవ్యులు కృష్ణ, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీగా ఎన్నిక కావడం మన ప్రాంతానికి ఎంతో గర్వకారణమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీపై పెట్టిన నమ్మకాన్ని, వారు చేస్తున్న కృషిని గుర్తించి ఎమ్మెల్సీని వైఎస్ఆర్ టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించడం హర్షించదగ్గవిషయం అన్నారు. అలాగేఎమ్మెల్సీ కల్పలత రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల సమస్యలనే కాకుండా కదిరి ప్రాంతంలోని సమస్యలను గుర్తించి వాటినిపరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాలఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే సిద్దారెడ్డిలకు గజ మాలతో సత్కరించారు. అంతకంటే ముందు రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల అభ్యర్థులుగా వైఎస్ఆర్ పార్టీ బలపరిచిన ఎంవి.రామచంద్రారెడ్డి, వెన్నపూస రవీంద్రారెడ్డిని మార్చిలో జరగబోయే ఎన్నికల్లో అత్యధిక ఓట్లు వేసి అఖండమైనమెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ టిఎఫ్ యూనియన్ రాష్ట్ర జిల్లా స్థాయి నాయకులు, పిఆర్‌టియు నాయకులు కదిరి నియోజకవర్గంలోని మండల విద్యాశాఖ అధికారులు, స్థానిక ఉపాధ్యాయులు, కదిరి జడ్పిటిసి రాధాభాయి, మున్సిపల్ కౌన్సిలర్లు షబ్బీర్, నాయకులు దాదాపీర్, మురళీ, ఇలాహీ, నాసీర్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

**- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి -రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి**




ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి,రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

**శింగనమల, జనవరి 14 ప్రభాతవార్త**

తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డిలు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు, శింగనమల నియోజకవర్గ ప్రజలందరూ..సంక్రాంతి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని, ఇంటిల్లిపాది ఇంట్లో సంతోషంగా, ఆనందంగా ఉండాలని ప్రతి కుటుంబం ధన ధాన్యాలతో తూలనాడాలని దేవున్ని మనసారా వేడుకుంటున్నానన్నారు. భోగి భాగ్యాలను సంక్రాంతి సుఖ సంతోషాలను కనుమ కమ్మని అనుభూతులను అందించాలని, అవి మీ జీవితాంతం వెల్లివిరియాలని మనస్పూర్తిగా కోరుకుంటూ భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్రంలో సైకో పోవాలి... సైకిల్ రావాలి... సిఎంగా చంద్రబాబు పాలనలోనే ప్రజలకు సుఖశాంతులు లబ్ది...

**- మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, డాక్టర్ పత్తి హిమబిందులు**

**- నిరసనగా భోగిమంటల్లో వైకాపా ప్రభుత్వ జిఓ -1 ప్రతులు**




ప్రభుత్వ జిఓ -I ప్రతులను భోగిమంటల్లో వేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ , జిల్లా డాక్టర్స్‌సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు తదితరులు.

**గుంతకల్లు, జనవరి 14 ప్రభాతవార్త**

రాష్ట్రంలో గత మూడున్న యేళ్లుగా రాక్షసపాలన దిశగా వైకాపా ప్రభుత్వం అడుగులు వేస్తూ ప్రజలపై భారంగా నరకయాతనకు గురిచేస్తూన్న ముఖ్యమంత్రిగా జ"గన్"రెడ్డి ఓ సైకో తీరులో పాలన సాగిస్తున్నందున్న ప్రస్తుతం " సైకో " పాలన పోవాలని, త్వరలోనే " సైకిల్ " రావాలని ప్రజలందురూ కోరుతున్నారని, చంద్రబాబు ముఖ్యమంత్రి పాలనతోనే ప్రజలకు సుఖశాంతులు లబ్ది చేకూరుతాయి టిడిపి మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, జిల్లా డాక్టర్స్ సెల్ అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందులు వేర్వేరుగా ఉద్ఘాటించారు. శనివారం ఉదయం స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టిడిపి మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, శ్రీ సాయిక్రిష్ణ నర్సింగ్ హోమ్ సమీపంలోని కార్యాలయంలో డాక్టర్ పత్తి హిమబందు వేర్వేరుగా భోగిమంటల ఏర్పాటుతో వైకాపా ప్రభుత్వ సిఎం " సైకో " పోవాలని," సైకిల్ " రావాలంటూ నినాదాలతో ప్రజా వ్యతిరేక చట్టం వైకాపా నల్లచట్టంగా ఉన్న జివో -1 రద్దు చేయాలని జిఓ ప్రతులను భోగిమంటల్లో వేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు వేర్వేరు ప్రసంగాలలో మాట్లాడిన తీరులో... దేశంలోనే తెలుగుజాతి గర్వంగా ప్రతి ఇంటా బంధువుల కలయికతో కుటుంబసభ్యులంతా సమిష్టిగా మూడు రోజులుగా ఇంటి ముందు వివిధ రకముల ఆకృతులుగా రంగవల్లికల ఏర్పాటుతో గొబ్బెమ్మల ఏర్పాటుతో ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్న విశేషమైన పండువ సంక్రాంతి విశిష్టతగా ఉందన్నారు. ఈక్రమంలో గత మూడున్నర యేళ్లుగా రాష్ట్రంలో ప్రజలు సుఖశాంతులకు దూరమై అప్పులతో పాటు అధిక ధరలు, ప్రత్యేకంగా చెత్తపై పన్నులు వసూళ్ల చేస్తూ భాదుడే భాదుడుగా ప్రభుత్వం నడుపుతున్న వైకాపా నేత జగన్‌రెడ్డి పాలన ఓ " సైకో " గా ప్రవర్తిస్తున్న తీరు హేయంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజలు సుఖశాంతులతో కుటుంబాలు సురక్షితంగా జీవనాలు కొనసాగించాలంటే టిడిపి ప్రభుత్వం అవసరం ఎంతైనా ఉందని, రాష్ట్రం అభివృద్ధి, ప్రజా సంక్షేమం ఒక్క చంద్రబాబు సారథ్యం అవశ్యమన్నారు. రానున్న ఎన్నికలలో వైకాపాను తరిమికొట్టాలని, తెదేపాను స్వాగించాల్సి ఉందన్న సత్యాన్ని ప్రజలు గుర్తించారన్నారు. రాబోవు రోజుల్లో ప్రజల ఆశీర్వాదాలతో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం తథ్యమని జోశ్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.